స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు, డీఈఈ బాలకృష్ణ

కాప్రా, మే 14: కాప్రాడివిజన్ ఈశ్వరిపురి కాలనీ నుంచి కాప్రా చెరువులోకి వర్షపునీటిని తెచ్చే స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ పనులను డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు సర్కిల్ డీఈఈ బాలకృష్ణతో కలిసి బుధవారం పరిశీలించారు. వర్షాకాలం రానున్నందున పనులు వేగవంతం చేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఏఈ బాలకృష్ణ మాట్లాడుతూ రూ.68లక్షలతో చేపట్టిన స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ పనులు పూర్తయితే చెరువు పరిసరకాలనీల నుంచి ఈశ్వరిపురి కాలనీ ద్వారా కాప్రా చెరువులోకి వర్షం నీరు చేరుతుందని అన్నారు. మరో నెలలో స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సూరజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న నియోజవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి

జవహర్‌నగర్, మే 14: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మేడ్చల్ నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్‌నగర్‌కాలనీలో నిర్మిస్తున్న ఆలయానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో మేడ్చల్ నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మాజీ కార్పొరేటర్ మేక లలితాయాదవ్ సమక్షంలో రూ. 5లక్షల నగదను అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాలకు పునర్జీవం పోసిందని, దూపదీపనైవేద్యం తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, మనోహర్‌సాగర్, లింగోజీ, సంసుద్దీన్, మంగమ్మ, హంసమ్మ, రాజు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

బోడుప్పల్, మే 14: ల్యాండ్ రెగ్యులేషన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను ప్రభుత్వం ఈనెల 31 వరకు పొడిగించిన నేపథ్యంలో అర్హులందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ కార్యాలయంలోని పౌర సేవా కేంద్రంలో సంప్రదించవలసిందిగా ఆమె తెలిపారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



పోచారం మున్సిపాలిటీ వెంకటాపురంలో రథంపై ఊరేగుతున్న వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే

పోచారం,మే14: పోచారం మున్సిపాలిటీ వెంకటాపురం గ్రామంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని విమాన రథంపై గ్రామస్తులు,భక్తులు ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ,సభ్యుల ఆధ్వర్యంలో మల్లారెడ్డికి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం రథం ముందు ఆడుతున్న మహిళలతో కలిసి మల్లారెడ్డి ఉత్సాహంగా స్టెప్పులు వేసి ఆడి పాడి అందరినీ అలరించారు.ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు గీతాశ్రీనివాస్, వెంకటేశ్ గౌడ్, పోచారం మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి,వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,మాజీ ఎంపీటీసీ రామారావు, నాయకులు హరిబాబు, జగన్‌మోహన్‌రెడ్డి, నవీన్, వెంకటేశ్, వేణుగోపాల్,బాల్‌రాజ్,అశోక్,కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉర్సులో పాల్గొన్న మల్లారెడ్డి

కీసర: దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలో నిర్వహించిన ఉర్సు ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని శ్రీ సద్గురు ఖాజా మోహమ్మద్ ఫాజిల్ అప్జల్ చిస్థి నాయాబే మిరజాల్ కలందరి ఉర్సు షరీఫ్ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. అక్కడి ముస్లింలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దర్గాలో అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ముస్లింలు ఆయనను శాలువతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్టీ చైర్మన్ ప్రణీతగౌడ్, బీఆర్ఎస్ నేతలు సంపనపోలు హరిగౌడ్, కొత్త భాస్కర్ గౌడ్,నానునాయక్,రామారంశ్రీహరిగౌడ్ ఉన్నారు.

రామంతాపూర్: సమ్మె పోస్టర్ ను విడుదల చేస్తున్న బీఆర్‌టీయూ నాయకులు తిప్పని సంపత్‌కుమార్ తదితరులు.

జవహర్‌నగర్‌లో సమ్మె గోడ పత్రికను ఆవిష్కరణ చేసిన ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, అనురాధ

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

రామంతాపూర్,మే 14: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దుచేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసహరించుకోవాలని బీఆర్‌టీయూ నగర నాయకులు తిప్పని సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈనెల 20న దేశ్యావ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలకు పాల్పడుతుందన్నారు. తక్షణం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. దేశవ్యాప్త స్వాత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సైదులు మేస్త్రి, మురళి,సీఐటీయూ నగర నాయకులు వెంకన్న,జానకి,రామయ్య,వెంకటేశ్,ఏఐటీయూసీ నగర నాయకులు రాజారెడ్డి పాల్గొన్నారు.

జవహర్‌నగర్: పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు లేవని, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేసేవరకు సంఘటితంగా పోరాడాదామని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, అనురాధ పిలుపునిచ్చారు. కార్మిక వ్యర్గంపై దాడికి పూనుకుంటున్న కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ జవహర్‌నగర్ మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అనంతరం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి శివబాబు, ఉపాధ్యక్షుడు యాదయ్య, మున్సిపల్ నాయకులు రాములు, జయసుధ, ఉపేందర్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, మే 14: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిశోర్, ప్రభాకర్ ప్రసాద్ ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి

ఈసీఐఎల్ ఆవణలో ఏర్పాటు చేసిన అభినందన సభకు హాజరైన ఏఐటీయూసీ జాతీయ నాయకుడు వీఎస్.బోస్, జిల్లా నాయకులు

చర్లపల్లి, మే 14: దేశం కోసం పోరాడుతున్న భారత సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఏఐటీయూసీ జాతీయ నాయకుడు వీఎస్.బోస్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్), ఏఐటీయూసీ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థలు, సైనికుల సేవలను గుర్తు చేసుకుంటూ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ మద్దతుతో ఉగ్రవాదులు పెహల్గాంలో చేసిన దాడులకు నిరసనగా ఇండియన్ ఆర్మీ పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పిందన్నారు. యుద్ధంలో శత్రువులను మట్టుపెట్టెందుకు బ్రహ్మోస్, ఆకాశ్, సుక్కోయి మిస్సైల్స్‌తో పాటు యుద్ధ విమానాలకు కావల్సిన ఉత్పత్తులను తయారు చేసిన ఈసీఐఎల్, డీఆర్‌డీఓ, బీడీఎల్, బీఈఎల్, హెచ్ఏఎల్ ప్రభుత్వ రంగ సంస్థల సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ఏఐటీయూసీ ముందుటుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ రావు, దామోదర్‌రెడ్డి, నర్సింహ్మరావు, నర్సింహ, నారాయణ, మోహన్, జోషి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

ఘట్ కేసర్, మే 14: విద్యార్థులు ఆహ్లాదంగా గడిపేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్ లోని ప్రేమ హస్తం ఫౌండేషన్ ట్రస్ట్ కార్యాలయంలో ఆ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దార్ల విజయ్ ఎలిజబెత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ రైతుల మీదుగా విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు తెలియని విషయాలు తెలిసేలా సమ్మర్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాస్టర్ బాబ్జి, మేరీ, ప్రకాష్, సిపోరా, షర్మిల, రోజా, పుష్పమ్మ, శకుంతలమ్మ, జయ, సుచరిత, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యాప్రాల్ మోహర్‌బాబా కాలనీ రోడ్డు కబ్జా

అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్న హైడ్రా , జీహెచ్ఎంసీ అధికారులు

నేరేడ్‌మెట్, మే 14: నేరేడ్‌మెట్ యాప్రాల్‌లోని మోహర్‌బాబా కాలనీ రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని బుధవారం హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలించారు. కాలనీ ప్రజలకు చెందిన రహదారి ఆక్రమణలపై ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆక్రమణలకు కేంద్ర బిందువుగా ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వంలో డైరెక్టర్ జనరల్, మైన్స్ అండ్ జియాలజీగా పనిచేస్తున్న టీఆర్కే రావు అని ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, అధ్యక్షుడు కృష్ణమూర్తి ఆరోపించారు. ఆయనతో పాటు గోమునేంద్ర ట్రస్టు సభ్యులు కూడా ఇందులో భాగమైనట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం ఆగస్టు 21, జనవరి 21న అక్రమ నిర్మాణాలు తొలగించాలని జీహెచ్ఎంసీలో కాలనీవాసులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అయినా అక్రమ నిర్మాణాలను ఆపకండి దర్జాగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు వాపోయారు. నిర్మాణాలు అక్రమంగా వ్యవహరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మోహర్‌బాబా ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అప్పటికే లే అవుట్ మ్యాప్, పోలీస్ ఫిర్యాదులు ఫొటోలు, వీడియో ఆధారాలు అధికారులకు అందజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలను ఆపాలను వాపోయారు. అందుకు అధికారులు స్పందించిన బుధవారం అక్రమ నిర్మాణాన్ని పరిశీలించారు.

గురుకుల్ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి



ఘట్‌కేసర్‌లో ఉత్తరాలు పోస్టు చేయాలని ఇంటింటికీ ప్రచారం చేస్తున్న విద్యార్థినులు

ఘట్‌కేసర్, మే14: శిథిలావస్థకు చేరుకున్న గురుకుల్ విద్యాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరుతూ బుధవారం ఆ విద్యాలయ విద్యార్థినులు ఇంటింటికీ ప్రచారం చేసి ఉత్తరాలను పంపిణీ చేశారు. ఘట్ కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి పర్చాలని మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్ చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో భాగంగా విద్యార్థినులు ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ప్రతి ఒక్కరు గురుకుల్ విద్యాలయాన్ని కాపాడాలని సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను పంపించాలని కోరారు. అనంతరం ఉత్తరాలను పోస్టు ద్వారా పంపించారు.

పశువులు చోరీ

మేడ్చల్, మే 14: పశువులు చోరీకి గురైన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మండలంలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన మేకల రాజు కుటుంబ సభ్యులు ఈనెల 10వ తేదీన ఓ విందులో పాల్గొనేందుకు ఊరికి వెళ్లారు. తమ పశువులను యథావిధిగా గ్రామ పరిధిలో ని పశువుల పాకలో కట్టేశారు. ఆ రోజు రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చి పడుకొని, సోమవారం ఉదయం వెళ్లి చూడగా రెండు ఆవులు, ఒక ఎద్దు చోరీకి గురయ్యాయి. వాటి విలువ దాదాపు రూ. 1.5 లక్షలు ఉంటుంది అని బాధితుడు రాజు తెలిపారు. ఈ మేరకు మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత ఆదివారం మేడ్చల్ పట్టణంలోని అత్వేల్లిలో బ్రాడ్ వే వెంచర్ వెనుకాల ఉన్న పశువుల పాకలో నుంచి రూ. 3.5 లక్షల విలువైన చిన్న దూడలు, నాలుగు ఎద్దులు చోరీకి గురయ్యాయి. పశువుల యజమాని రఫీ ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీ కి వచ్చిన వ్యక్తులు ట్రాలీ ఆటోలో వచ్చి, పశువుల ను ఎత్తుకెళ్లిన ఘటన సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.

గుంతలమయంగా దమ్మాయిగూడ రోడ్డు

అడుగడుగున గుంతలమయంగా మారిన దమ్మాయిగూడ రోడ్డు

కీసర, మే 14: దమ్మాయిగూడ రోడ్డు అడుగడుగునా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు క్షణం తీరికలేకుండా ప్రయాణికులు, వాహనాలతో రద్దీగా ఉంటుంది. నాగారం మున్సిపాల్టీ నుంచి దమ్మాయిగూడ మున్సిపాల్టీ రోడ్డు మీదుగా జవహర్‌నగర్, బాలాజీనగర్‌లకు నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. అలాంటి రోడ్డు దుస్థితి ఇలా అధ్వానంగా మారడంతో ఆ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులు తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వాహనాలను నడుపుతున్నారు. ఈ రోడ్డు దుస్థితి గురించి ఆర్‌అండ్‌బీ అధికారులకు, ప్రభుత్వానికి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోనే నాథుడే దిక్కులేకుండా పోయాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాగారం నుంచి మొదలు పెడితే దమ్మాయిగూడ రోడ్డు వరకు ఆ రోడ్డు మార్గం అంతా గుంతల మయంగా మారింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దమ్మాయిగూడ రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతుల కోసం పలుమార్లు

విన్నవించాం: హరిగౌడ్ దమ్మాయిగూడ

దమ్మాయిగూడ రోడ్డు మరమ్మతు పనులు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చాం. తాము ఇచ్చిన వినతిపత్రాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి తప్ప ఈ రోడ్డుకు మోక్షం కలగడం లేదు. ఈ రోడ్డుపై చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రయణికుల అవస్థలు తీర్చాలి. లేదంటే పెద్ద ఎత్తున్న రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపడుతాం.

రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

శామీర్‌పేట, మే 13 : ఈనెల 15 నుంచి 18 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు 48 మంది క్రీడాకారులు ఎంపిక య్యారని నెట్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు డి ప్రకాష్, ఎం సంగీతలు తెలిపారు. శామీర్‌పేట మినీ స్టేడియంలో గురువారం నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికలు చేశారు. ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి 100 పైనే క్రీడాకారులు హాజరు కాగా 48 ఎంపికైనట్లు తెలిపారు. జనగామలో జరిగే 8వ జాతీయ సబ్–జూనియర్స్ ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి పోటీలు 15 నుంచి 18 వరకు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను నెట్ బాల్ అసోసియేషన్ తెలంగాణ కార్యదర్శి బి. శిరీషా రాణి, నెట్ బాల్ సీనియర్ ప్లేయర్ డి.ఓం ప్రకాష్‌లు అభినందించారు.

బైక్ దొంగ రిమాండ్

ఘట్ కేసర్, మే 14: బైక్ దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన బుధవారం జరిగింది. డిటెక్టీవ్ ఇన్ స్పెక్టర్ జే శ్రీనివాస్ కథనం ప్రకారం.. గద్వాల్ జిల్లా దారూర్ కి చెందిన వడ్డే రాజు ఇటీవల ఘట్‌కేసర్‌లోని అయ్యప్ప బైక్ పాయింట్ వద్ద పార్క్ చేసిన బైక్‌ను బైపాస్ రోడ్డు సమీపంలోని లక్కీ వైన్స్ వద్ద పార్క్ చేసిన మరో బైక్‌ను ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని అరెస్టు చేసి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రాజును రిమాండ్ తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐస్ క్రీమ్ వ్యాపారిపై యువకుల దాడి

శామీర్ పేట్, మే 14: ఐస్ క్రీమ్ వ్యాపారిపై యువకుల దాడికి పాల్పడి గాయపరిచిన ఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. లక్ష్మాపుర్ గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్, ఐస్ క్రీమ్ వ్యాపారిగా బండిపై గ్రామం వీధుల్లో తిరుగుతూ విక్రయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం గ్రామంలోని ఓ కిరాణా షాప్ ఎదుట తన ఐస్ క్రీమ్ బండిని పెట్టుకుని ఉన్నాడు. నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి వచ్చి ఐస్ క్రీమ్ అడిగారు.వారికి ఐస్ క్రీమ్ లేవు అని చెప్పిగా ప్రదీప్ కుమార్‌పై ఆ వ్యక్తులు అసభ్య పదజాలంతో దూషించి తీవ్రంగా దాడి చేశారు. లక్ష్మాపుర్‌కు చెందిన నాగరాజు, కొత్త సాయి, ఆకాశ్, మరొక వ్యక్తిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు పిల్లి నాగరాజు జన్మదినం

నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి కేటీఆర్

ఉప్పల్, మే 14:ఉప్పల్ 10వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదినం సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును కలిశారు. అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

బీఎఫ్ఏ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎఫ్ఏ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్ఏ (అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, ఫోటో(గ్రఫీ) రెండు, నాలుగు, ఆరు, ఎనిమిదో, పదో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈ నెల 27లోగా సంబంధిత కళాశాల ల్లో చెల్లించాలని చెప్పారు. రూ. 500 అపరాధ రుసుముతో 30వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్ సైట్ www.osmania. ac.inలో చూసుకోవాలని సూచించారు.

సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బాలానగర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి తెలిపారు. ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు పుష్కరాల నేపథ్యంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఏదైనా కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే వారికోసం బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 8919493417 లో సంప్రదించాలని సూచించారు.

జీడిమెట్ల : కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలో జరిగే సరస్వతిదేవి పుష్కరాలకు ఆర్టీసీ నుంచి 15 నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. 15 నుంచి 26 తేదీ వరకు గండిమైసమ్మ, అపురూప కాలనీ , జగద్గిరిగుట్ట స్పెషల్‌మెట్రో, డీలక్స్ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. పెద్దలకు రూ.820, పిల్లలకు రూ.420 ఉంటుందని బస్తీ నుంచి 35 నుంచి 40 మంది ఉంటే, 20 నుంచి 10 మంది గ్రూపులుగా ఉన్నా డీఎం 99592 26150, సూపర్‌వైజర్ 73828 17481కు తెలియజేస్తే బస్సును ఆయా ప్రదేశాలకు పంపిస్తామని తెలిపారు.

ఇన్‌చార్జి ఎంఈవోగా జమదగ్ని

కీసర, మే 14: మండల నూతన ఇన్‌చార్జి ఎంఈఓగా రాంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమదగ్నిని నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నరసింహరెడ్డి బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఇటీవల కీసర మండల ఎంఈఓగా పనిచేసిన శశిధర్ పదవీవిరమణ పొందారు. ఆయన స్థానంలో కొత్తగా రాంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమదగ్నిని నియమించారు. ఈ మేరకు కీసర మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి విక్రేతకు రిమాండ్

ఘట్ కేసర్, మే 14: గంజాయి తాగుతూ ఇతరులకు అమ్ముతున్న ఓ నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణ పరిధి బాలాజీనగర్ లో ఒడిస్సా రాష్ట్రం రాయగడ్ జిల్లా కాస్పాడు కు చెందిన నీతూలిమా(24) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పట్టణంలోని బాలాజీ నగర్ వద్ద మంగళవారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో తప్పించుకునేందుకు యత్నిస్తున్న నీతూలిమాను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద 1100 గ్రాముల గంజాయి లభించింది. ఒడిస్సా ర